బీఆర్ఎస్ గెలుపులో భాగస్వాములు కావాలి

మల్కాజిగిరి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని కలసిన మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 15: బీఆర్ఎస్ పార్టీ గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ మధుసూదన్‌నగర్ కాలనీలోని మల్కాజిగిరి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ..మల్కాజిగిరి మున్సిపాలిటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మాజీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి సేవలను ఉపయోగించుకుంటామని అన్నారు. పార్టీకి ఆయన మద్దతు తెలపడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హుడా డైరెక్టర్ వీరేశం యాదవ్, రాముయాదవ్, సత్యనారాయణ, సిద్ధరాములు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన

వినాయక్‌నగర్ బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్

మల్కాజిగిరి, అక్టోబర్ 15: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. అల్వాల్ డివిజన్ ఎంఈసీ కాలనీలోని సాయినగర్, వినాయక్‌నగర్ డివిజన్ అభయాంజనేయ స్వామి గుడి వద్ద, మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ జిల్లా పరిషత్ స్కూల్ వద్ద ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

మచ్చ బొల్లారం కౌకూర్‌లో ఉచిత వైద్య శిబిరం..

ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

మల్కాజిగిరి, అక్టోబర్ 15: బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రజలకు వరంలాంటిదని ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం అల్వాల్ డివిజన్‌లోని కార్యాలయంలో జరిగిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, రాజు, మల్లేశ్‌గౌడ్, సంజీ వరెడ్డి, చంద్రశేఖర్, మధు, వీణ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదలతో మల్కాజిగిరి చౌరస్తాలో సంబురాలు చేసుకుంటున్న నాయకులు, కార్యకర్తలు

మచ్చ బొల్లారంలో స్థానికులను కలసి సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పేదలకు భరోసా

మల్కాజిగిరి నియోజకవర్గంలో మిన్నంటిన సంబురాలు.. బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలంటూ ప్రచారం ముమ్మరం..

మల్కాజిగిరి, అక్టోబర్ 15: బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల కావడంతో ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల సంబురాలు మిన్నంటాయి.. పాటాసులు కాల్చి మిఠాయిలు పంచారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే.. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పార్టీని గెలిపించాలని కోరారు. ఇందులో భాగంగా పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి బొల్లారం గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న స్థానికులను కలసి.. అప్యాయంగా పలకరించి.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే.. మల్కాజిగిరి సర్కిల్‌లో ఎంబీసీ చైర్మన్ నందకంటి శ్రీధర్ , అల్వాల్ డివిజన్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ , తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన మహిళలకు రూ.3వేల జీవన భృతి అందిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ ప్రకటించారని అన్నారు. అలాగే..అర్హులైన పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు రూ.15లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేటర్ దవాఖానలో ఉచితంగా చికిత్సలు అందజేస్తామని అన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు బీఆర్ఎస్ పార్టీతోనే అందుతాయని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని అన్నారు. బీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ బంధు పథకంలో రూ.1లక్ష ఆర్థిక సహాయం అందజే స్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, అనిల్‌కిశోర్, అమీనుద్దీన్, రాముయాదవ్, మధుకర్, పాండు యాదవ్, సంతోష్,విజయ్, శేఖర్, కన్నాగౌడ్, లోకేశ్, సురేశ్, రాము, అనిల్, ప్రభాకర్‌గౌడ్, నవీన్‌గౌడ్, అజయ్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, నరేశ్, సన్ని,కృష్ణ, లోకేశ్,రాజు పాల్గొన్నారు.

బొల్లారం గ్రౌండ్ మార్నింగ్ వాక్ చేస్తున్న వారిని పలకరిస్తున్న ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి సర్కిల్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

అల్వాల్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్

ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మర్రి రాజశేఖర్‌రెడ్డి పేరు ప్రకటించిన సంద ర్భంగా మల్కాజిగిరి సాయినగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పటాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మళ్లీ మల్కాజిగిరిలో గెలిచేది బీఆర్ఎస్‌పార్టీ అని ఆ పార్టీనేత మేకల రాముయాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో తనిఖీలు ..నగదు స్వాధీనం

నేరేడ్‌మెట్, అక్టోబర్ 15: ఎన్నికల నేపథ్యంలో నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ త నిఖీల్లో వాహనంలో అనధికారికంగా తరలిస్తున్న రూ. 3లక్షల నాలుగువేల నగదును స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రేణుకా ఎల్లమ్మకు పూజలు ..

నేరేడ్‌మెట్, అక్టోబర్ 15:వినాయక నగర్ డివిజన్, ఈస్ట్ కాకతీయనగర్ దీన్‌దయాళ్ నగర్‌లోని రేణుకా ఎల్లమ్మ నాగదేవత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అమ్మవారికి పూజలు నిర్వహించారు. దేవాలయ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేశ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వచ్చేది..

నేరేడ్‌మెట్, అక్టోబర్ 15 : ముచ్చటగా మూడోసారి బీఆర్ ఎస్ ప్రభుత్వమే వస్తున్నది. ఆదివారం విడుదల చేసిన పార్టీ ఎన్నికల మ్యాని ఫెస్టోలో ఆసరా పెన్షన్లు, మహిళలకు సౌభాగ్య లక్ష్మి, గృహలక్ష్మి, అన్నపూర్ణ, ఆరోగ్యశ్రీ, కేసీఆర్ బీమా..ప్రతి ఇంటికి ధీమా, దివ్యాంగుల పెన్షన్, రైతుబంధు, సన్నబియ్యం కొత్త పథకాల ప్రక టనతో ఎంతో సంతోషంగా ఉంది. తొమ్మిది న్నరేండ్లుగా ఇచ్చిన హామీలు అమలుచేసి, ఇవ్వ ని హామీలను కూడా ఆచరణలోకి తీసుకొచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ సార్ ఒక్కరే. అందుకే మళ్లీ ముచ్చటగా మూడోసారి గులాబీ బాస్ ము ఖ్యమంత్రి కావాలి. –నరసింహా ,వినాయకనగర్